# ః ధనుర్మాసోత్సవమ్ ః శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ః


ః రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 30.12.2021 ః

ః సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ః

ః గానం : డా॥ కొల్లూరు వందన బృందం, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ః


**01.** పల్లవి : సరళ వాక్సుధా రసమును చాల చిలుకు లేత చిలుకా ।
తరుణి ఇంకా నిదుర చెందె దొరా ఏమాశ్చర్యము ॥

॥ సరళ ॥

**02.** చరణం : జిల్లు మనుచు ఒక సారిగ పిలువ వలదటం చనియెడు ।
తెల్లమయ్యె పెద్దరికం బెల్ల వహ్వా చాలు చాలు ॥

॥ సరళ ॥

**03.** చరణం : కారణంబు సుంత లేక కసరునట్టి గండ్ర తనము ।
నోరు గొప్పదనుచు మేము ఎరుగుదు మిక లేచిరమ్మ ॥

॥ సరళ ॥

**04.** చరణం : అందరు వచ్చిరో లేరోనని ఆలస్యము చేయకు ।
సందేహము లేలవచ్చి చక్కగా సరి చూచుకొమ్మ ॥

॥ సరళ ॥

**05.** చరణం : గురుతర బలయుతమగు ఆ కువలయ పీడమను కరిని ।
ఉరుతర శక్తిని చంపిన పరమ పూరుషుండగు వానిని ॥

॥ సరళ ॥

**06.** చరణం : అరుల మదమడంచు వాడు అత్యాశ్చర్య గుణుండగు ।
హరిని బాడ మా గోష్ఠిని ఆనందముతో చేరుమా ॥

॥ సరళ ॥

\- - -